# RISE KRISHNA SAI PRAKASAM GROUP OF INSTITUTIONS

**Affiliated to JNTU Kakinada; Approved by AICTE, New Delhi**
**Valluru, Prakasam-523272**

## RAGA

## Report on Conference on Disha App

RAGA,RISE ARENA FOR GIRLS ADVANCEMENT, awomen forum of RISE group, in association with the Government of andra Pradesh and state police department has organized an awareness program on DISHA app on the campus on 27th August. All the girl students were provided with complete details on installation of DISHA app, by the personnel of A.P state police department .Honorable joint collector Mrs.Krishnaveni, the coordinator of the step youth ,Mr.ravi kumar, jointly conducted this program. The chief advisor of RAGA Mrs.pravallika has educatedthe students on their safety, Using DISHA app. The coordinator of RAGA Mrs.N.Surekha Convened the event



శనివారం । 28 । ఆగస్టు । 2021

ఆస్పత్రుల్లో చేరారు. కరోనా నుంచి 43 మంది కోలుకొని డిశ్చార్జి అయ్యారు.

# మహిళలకు రక్ష.. దిశ

- దిశ చట్టం, పోలీస్‌స్టేషన్లు, యాప్‌పై అవగాహన అవసరం
- చైతన్యంతోనే మహిళలకు రక్షణ
- రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరేది అప్పుడే
- అందుకోసం అన్నివర్గాలు భాగస్వామ్యం కావాలి
- 'దిశ యాప్–మహిళా రక్షణ' అంశంపై సాక్షి జూమ్ కాన్ఫరెన్స్‌లో వక్తలు

దిశ యాప్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

ఒంగోలు: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ చట్టం, దిశ పోలీస్‌స్టేషన్లు, దిశ యాప్ మహిళలకు ఆయుధం లాంటివని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహిళలందరికీ తప్పనిసరిగా వాటిపై అవగాహన అవసరమన్నారు. దిశ యాప్ వినియోగంపై చైతన్యవంతులైతేనే మహిళలు పూర్తిస్థాయిలో రక్షణ పొందగలరని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. సమాజంలోని అన్నివర్గాలు భాగస్వాములై దిశ చట్టాలు, పోలీస్‌స్టేషన్లలో అందే సేవలు, యాప్‌తో కలిగే ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. 'దిశ యాప్–మహిళా రక్షణ' అనే అంశంపై సాక్షి మీడియా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఎస్పీ మలికాగర్గ్, దిశ డీఎస్పీ ఎం.ధనుంజయుడు, ఎస్‌బీ–2 సీఐ ఎస్.శ్రీకాంత్‌బాబు, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి మాధవి పాల్గొని చర్చించారు. మహిళా భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వారిపై నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. నేరం జరగక ముందే స్పందించి వారికి రక్షణ కల్పించేందుకు దిశ యాప్ ద్వారా చర్యలు చేపట్టిందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకుని భద్రంగా ఉండాలని వక్తలు సూచించారు. దిశ యాప్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, దాని ద్వారా మహిళలకు ఎలాంటి సందర్భంలో ఎలాంటి రక్షణ లభిస్తుంది, ఆ సమయంలో మహిళలు అనుసరించాల్సిన విధానాలను వివరిస్తూ ఓ వీడియోను కూడా జూమ్ కాన్ఫరెన్స్‌లో ఎస్పీ మలికా గర్గ్ ప్రదర్శించారు.

## మహిళలకు వరం.. దిశ యాప్

దిశ యాప్ మహిళలకు వరం లాంటిది. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు.. ఎక్కడున్నా ధైర్యంగా, భద్రంగా ఇంటికి చేరగలమన్న నమ్మకంతో ఉండొచ్చు. ఈ నమ్మకం మహిళలతో పాటు వారి కుటుంబ సభ్యుల్లో కూడా కనిపిస్తుంది. ఓ యువతి విజయవాడ నుంచి ఒంగోలు చేరుకుంది. అక్కడి నుంచి పామూరు వెళ్లాలి. ఒంగోలు బస్టాండ్‌లో బస్ లేదు. ఇంటికి ఫోన్ చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే ఆమె సెల్‌ఫోన్ స్విచాఫ్ అయింది. తల్లిదండ్రులు ఆమెకు సమాచారం ఇచ్చేందుకు ఎంత యత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో ఆమె తల్లిదండ్రులు డయల్ 100కు కాల్ చేశారు. వెంటనే పోలీసులు స్పందించారు. అంతకు ముందు ఆ అమ్మాయి ఎక్కడి నుంచి కాల్ చేసిందో తెలుసుకున్నారు. ఆమె మొబైల్‌లో దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఉండటంతో సాంకేతికత సాయంతో కందుకూరు బస్టాండు ప్రాంతంలో ఆమె ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కందుకూరు పోలీసులు అప్రమత్తమై బస్టాండులో ఒకచోట బిక్కుబిక్కుమంటూ ఉన్న యువతిని గుర్తించారు. ఆమెను కలిసి తల్లిదండ్రులతో మాట్లాడించారు. క్షేమంగా ఇంటికి చేరేలా చర్యలు చేపట్టారు. మరో ఘటనలో ఓ మహిళ తన బిడ్డతో కలిసి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్లింది. ఇంట్లో చిన్న మనస్పర్థలతో వెళ్లగా, ఫిర్యాదు రాగానే ఆమె ఫోన్‌ను ట్రాక్ చేశాం. వేటపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్‌పై ఉన్నట్లు గుర్తించాం. ఆమెను ట్రాక్‌పైనుంచి పక్కకు తీసుకురాగానే రైలు దూసుకెళ్లింది. వేగంగా స్పందించడం ద్వారా ఆమె ప్రాణాలు కాపాడాం. ఈ రెండు ఘటనల్లో సాంకేతికతే కీలకం. దిశ యాప్ ఎంతగానో తోడ్పడింది. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ ద్వారా ఇలాంటి ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. మహిళలకు రక్షణ కల్పించేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం.

– మలికాగర్గ్, ఎస్పీ

సాక్షి Sat, 28 August 2021
https://epaper.sakshi.com/c/62753138

TOPIC DISA - PUBLIC VOICE

# మహిళల భద్రతకు భరోసా దిశ

- ప్రతి మహిళ దిశ యాప్‌ను అందుబాటులో ఉంచుకోవాలి
- సిటీల్లో మహిళలకు ప్రత్యేక బస్సులు కేటాయించాలి
- 'సాక్షి' జూమ్ కాన్ఫరెన్స్‌లో విద్యావేత్తలు, విద్యార్థినులు

దిశ యాప్ మహిళల భద్రతకు భరోసా అని పలువురు విద్యావేత్తలు, విద్యా సంస్థల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థినులు పేర్కొన్నారు. తల్లయినా, తండ్రయినా, సోదరుడైన, హితుడైన ప్రతి క్షణం అందగా ఉండదం అసాధ్యం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనతో రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తెచ్చిన దిశ యాప్ అన్ని వేళలా అందగా ఉంటుంది. ఒకరిద్దరు కాదు...రాష్ట్రంలోని యావత్ పోలీసుశాఖ ఆడపిల్లకు అందగా ఉండేందుకు ముందుకు వచ్చింది. అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను వినియోగించుకుంటూ అప్రమత్తంగా ఉంటే ప్రతి ఆడపిల్ల సేఫ్ అని 'సాక్షి' నిర్వహించిన ''దిశ యాప్–మహిళా రక్షణ'' జూమ్ కాన్ఫరెన్స్‌లో వక్తలు అభిప్రాయపడ్డారు. – ఒంగోలు

## ట్రాక్ మై ట్రావెల్ గురించి అవగాహన పెంచుకోవాలి



దిశ యాప్ వినియోగంలో ప్రధాన అంశం ట్రాక్‌మై ట్రావెల్. రైలు లేదా బస్సు ఎక్కాం. అనుకోకుండా అర్ధరాత్రి వేళ బస్టాండు లేదా రైల్వే స్టేషన్‌కు చేరుకుంటే ఈ సమయంలో గమ్య స్థానానికి చేరుకునేందుకు ఆటోవాలాలను ఆశ్రయిస్తుంటాం. అప్పుడు దిశ యాప్‌లో ట్రాక్‌మై ట్రావెల్ అన్న యాప్‌లో ఎక్కడ నుంచి బయల్దేరుతున్నాం, ఎక్కడికి వెళ్లాలి అన్నది నమోదు చేస్తే సరి. ఆటో ఏమాత్రం రూటు మారినా వెంటనే పోలీసులు అప్రమత్తమవుతారు. తద్వారా రక్షణ పొందగలుగుతాం. ఇటువంటి అనేక అంశాల పరిష్కారమే దిశ యాప్. అందుకే ఈ యాప్ గురించి బాలికలే కాకుండా బాలురకు సైతం చైతన్యం కలిగించేలా నేషనల్ సర్వీస్ స్కీమ్‌లో ఒక అంశంగా ప్రభుత్వం చేయాలని కోరుతున్నాం.

– జి.రమ్య, బీఎస్సీ, విద్యార్థిని

## ఆడపిల్లకు అనునిత్యం రక్షణ



సృష్టికి మనుగడైన స్త్రీపై జరుగుతున్న దాడులు ప్రపంచ మనుగడకు సవాల్‌గా మారుతున్నాయి. ఢిల్లీలో నిర్భయ, హైదరాబాద్‌లో దిశ ఘటనలు జరిగిన తీరు ప్రతి ఒక్కరినీ కలచివేస్తున్నాయి. ఈ రెండు ఘటనల్లో దారుణానికి బలైంది విద్యావంతులే. ఈ నేపథ్యంలో మహిళల రక్షణకు ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ యాప్ నిజంగా ఒక వరం. నిన్న మొన్నటి వరకు స్మార్ట్‌ఫోన్ అవసరం కేవలం మగ వారికి మాత్రమే అనుకునే పరిస్థితి నుంచి అనుక్షణం రక్షణగా ఉండేందుకు స్మార్ట్‌ఫోన్లు అందిస్తున్న దిశగా సమాజం మారుతోంది. అయితే వాటిని ఎలా, ఎంత వరకు వాడుకోవాలనే దానిపై అవగాహన పెంచుకోవాలి.

– డాక్టర్ కేపీ పద్మావతి, మహిళా సాధికారత కోఆర్డినేటర్, డీఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజి

## సిటీల్లో మహిళల కోసం ప్రత్యేక బస్సుల గురించి ఆలోచించాలి



నగరాలకు చుట్టుపక్కల పల్లెల నుంచి విద్యార్జన కోసం విద్యార్థినులు, ఉపాధి, ఉద్యోగం కోసం మహిళలు మిక్కిలిగా వస్తుంటారు. అయితే సరైన బస్సులు లేకపోవడం, ఒకటో అరా ఆటోల కారణంగా తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటుంటారు. అందువల్ల కనీసం సిటీల్లో విద్యా సంస్థల సమీపం వరకు నిర్ణీత సమయంలో అయినా బస్సులు ఏర్పాటు చేస్తే ఆకతాయిల బెడద నుంచి రక్షణ పొందగలుగుతాం. విద్యార్థినులు, మహిళల కోసం ప్రత్యేక సర్వీసులు నడపాలని కోరుతున్నాం.

– యం.భార్గవి, బీఏ

## మహిళా భద్రతకు పెద్దపీట



మహిళల భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ నేపథ్యంలోనే పాఠశాలల స్థాయిలో గుడ్‌టచ్.. బ్యాడ్ టచ్ గురించి వివరిస్తున్నారు. ఇక ఉన్నత విద్యకు సంబంధించి కాలేజీల్లో ప్రత్యేకంగా మహిళా సాధికారత కమిటీలు ఏర్పడుతున్నాయి. రైజ్ కాలేజీలో ప్రత్యేకంగా రైజ్ అరేన ఫర్ గరల్స్ అడ్వాన్స్‌మెంట్ (రాగా) అని ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశాం. ఇందులో ఎక్కువగా సమాజంలో ఎదురవుతున్న ఘటనల గురించి వివరిస్తూ వాటి బారిన పడడానికి కారణాలు, అటువంటి బారినపడకుండా ఉండాలంటే ఏం చేయాలనే దానిపై చర్చించుకుంటాం. ఇందులో యాజమాన్యం, అధ్యాపకులు అన్నభావన కాకుండా సమస్యకు సానుకూల పరిష్కార దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. దిశ యాప్ మహిళకు నా తోడుగా ఒక అన్న ఉన్నట్లుగా భరోసా కల్పిస్తుంది. మహిళల కోసం ప్రత్యేకంగా సిటీ బస్సులు నడిపితే బాగుంటుంది.

– శిద్దా ప్రవల్లిక, రైజ్ అరేన ఫర్ గరల్స్ అడ్వాన్స్‌మెంట్ చైర్‌పర్సన్

## అవగాహనతోనే అనర్థాలకు స్వస్తి



సమస్య వచ్చిన తరువాత చింతించేకన్నా నివారణ పైనే దృష్టి సారిస్తున్నాం. ఎస్పీ మలికాగర్గ్ కూడా జిల్లా వ్యాప్తంగా 320 ప్రత్యేక ప్రాంతాలను గుర్తించి 50 పెట్రోలింగ్ వాహనాల ద్వారా నిఘా కొనసాగిస్తుండడం సంతోషదాయకం. మేము మావంతుగా విద్యార్థినుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నాం. వ్యక్తిగత శుభ్రత మొదలు సామాజిక సమస్యలను ఎదుర్కోగలమన్న నమ్మకం కలగజేస్తున్నాం. అంతే కాకుండా ప్రభుత్వం రూపొందించిన దిశ యాప్‌ను అత్యధిక మంది మహిళల చేత డౌన్‌లోడ్ చేయించడం, దానిని ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై కూడా శిక్షణ ఇవ్వదలుచుకున్నాం.

– ఎస్.సురేఖ, రైజ్ అసోసియేట్ ప్రొఫెసర్


